

మన సైనికులను కించపరిచే వ్యాఖ్యలు తగవు

- రాహుల్ గాంధీని మందలించిన అలహాబాద్ హైకోర్టు
- 2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత

అలహాబాద్: భారత్ జోడో యాత్ర సం దర్భంగా భారతీయ సైనికులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని అలహాబాద్ హైకోర్టు బుధవారం నాడు మెత్తగా మందలించింది. 2022లో భార త్ జోడో యాత్ర సందర్భంగా భారత సైన్యం పరువుకు భంగం కలిగించే వి ధంగా చేసిన వ్యాఖ్యలకు సంబంధించి లక్నో కోర్టు జారీ చేసిన సమన్లను సవా ల్ చేస్తూ రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరిస్తూ, అల హాబాద్ హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 19 కింద వాక్ స్వా తంత్రం, భావ ప్రకటనా స్వేచ్ఛకు హా మీ ఇస్తుంది.అయితే ఆ స్వేచ్ఛకూ కాస్త పరిమితి ఉంటుంది. భారత సైన్యానికి పరువు నష్టం కలిగించే ప్రకటనలు చేసే స్వేచ్ఛ అందులో లేదని కోర్టు స్పష్టం చేసింది. 2022లో రాజస్థాన్‌లో మీడి యా సమావేశంలో రాహుల్ ప్రసంగి స్తూ, అరుణాచల్ ప్రదేశ్‌లో భారత సైనికులను చైనా దళాలు దెబ్బతీస్తున్నాయని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపైనే ఆయనపై పరువునష్టం దావా వేశారు. భారత్ జోడో యాత్ర గురించి ప్రజలు అడుగుతారని, కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు, గెహ్లోల్, సచిన్ పైలెట్ గురించి, అడుగుతారని,చైనా 2వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని, 20 మంది భారతసైనికులను చంపిందని, అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా సైనికులు భారత సైనికులను దెబ్బతీశారని ఈ విషయాలపై ఒక ప్రశ్నకూడా అడగరని, భారతీయ పత్రికలు దీనిని ప్రశ్నించవని రాహుల్ గాంధీ అప్పట్లో మీడియా సమావేశంలో వ్యాఖ్యలు చేశా రు. ఈ వ్యాఖ్యలపై ఉత్తరప్రదేశ్‌లో రా హుల్‌పై పరువునష్టం కేసు దాఖలైంది. కింది కోర్టు ఆయనకు సమన్లు జారీ చే సింది. దీంతో రాహుల్ అలహాబాద్ హై కోర్టును ఆశ్రయించి, విచారణను, సమన్లను రద్దుచేయాలని కోరారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ఓ) మాజీ డైరెక్టర్ ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ ఈ పరువునష్టం కేసు దాఖలు చేశారు. అరుణాచల్ ప్రదేశ్ లైచైనా సైన్యం మన సైనికులను దెబ్బతీస్తోందని రాహుల్ గాంధీ పదేపదే చాలా అవమానకరమైన రీతిలో పేర్కొన్నారని ఆయన తెలిపారు. రాహుల్ తన పిటిషన్‌లో ఫిర్యాదు చేసి నవ్యక్తి భారత సైన్యానికి చెందిన అధికారి కాదని, అం దువల్ల బాధితుడు కాదని వాదించారు. అయితే ఆ వాదనను కోర్టు తోసిపుచ్చింది. అతడు కల్నల్ హోదాతో స మానమైన బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ రిటైర్డ్ డైరెక్టర్ కాబట్టి, అతడు ఈ నేరం వల్ల బాధపడిన వ్యక్తి అని కోర్టు అభిప్రాయపడింది.

పాక్‌కు బెయిల్ అవుట్ ప్యాకేజీ

- 800 మిలియన్ డాలర్లు అందజేసేందుకు ఎడిబి ఆమోదం
- భారత్ అభ్యంతరాలు బేఖాతర్

న్యూఢిల్లీ : భారతదేశం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినా, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏబిడి) పాకిస్తాన్ కు 800 మిలియన్ అమెరికా డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీని ఆమోదించింది. పాకిస్తాన్ టెర్రరిస్ట్ సంస్థలకు ఆర్థికంగా అండగా నిలుస్తూ, వాటిని ప్రోత్సహిస్తున్నందువల్ల ఆ దేశానికి ఆర్థిక సహాయం ఇవ్వరాని భారత్ అభ్యంతరం వ్యక్తం చేసింది. అయినా, అంతకు ముందు కూడా అంతర్జాతీయ ధ్రవ్యనిధి (ఐఎంఎఫ్) పాకిస్తాన్ కు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 8,500 కోట్లు ప్యాకేజీని అందచేసింది. ఇప్పుడు ఆసియా అభివృద్ధి బ్యాంక్ సాయం అందుతోంది. ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగు పరచడానికి ఆమోదించిన ఈ ప్యాకేజీలో 300 మిలియన్ డాలర్ల పాలసీ ఆధారిత రుణం, 500 మిలియన్ల ప్రోగ్రామ్ ఆధారిత గ్యారంటీ రుణం ఉన్నాయి. ఆసియా అభివృద్ధి బ్యాంక్ పాకిస్తాన్ కు ఆర్థిక సాయం చేయడం పట్ల భారతదేశం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ రుణం దుర్వినియోగం అవుతుందన్న

ఆందోళనను వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఏడిబి, ఇతర అంతర్జాతీయ సంస్థల ఇచ్చే రుణాన్ని అభివృద్ధికి కాకుండా సైనిక ఖర్చులకు ఇతర పనులకు మళ్లిస్తారని భారత్ హెచ్చరించింది. పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి దిగజారుడులో ఉందని, 2018లో జీడీపీలో 13 శాతం ఉన్న పన్ను ఆధారిత ఆదాయం 2023 నాటికి 9.2 శాతానికి పడిపోయినా, ఆ దేశం రక్షణ వ్యయాన్ని విపరీతంగా హెచ్చించిందని భారత్ ఉదహరించింది. పాకిస్తాన్‌ను మళ్లీ గ్రే లిస్ట్‌లో చేర్చే విధంగా ఫైనాన్షియల్ ఆక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటిఎఫ్) సంస్థకు నచ్చ చెప్పేందుకు భారత దేశం చురుగ్గా ప్రయత్నించేఅవకాశం ఉంది. దీని వల్ల ఆ దేశం ఆర్థిక లావాదేవీలపై మరింత పర్యవేక్షణ పెరుగుతుంది.

ఉగ్రదాడిపై పార్లమెంట్ సెషన్ ఉత్తమాటే

విపక్షాల మండిపాటు

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి ఇతర విషయాల గురించి పార్ల మెంట్ సెషన్ ఏర్పాటు గురించి ప్రభుత్వం స్పందించం లేదు. ఈ డిమాండ్ నుంచి పారిపోతున్న విధంగా మోడీ వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ బుధవారం విమర్శించింది. పార్లమెంట్ స్పెషల్ సెషన్ గురించి తాము డిమాండ్ చేస్తున్నామని అయితే ఇప్పుడు ప్రభుత్వం వర్షాకాల సమావేశాల గురించి హుటా హుటిన ప్రకటించిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ బుధవారం విలేకరుల సమావేశంలో విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను ఇంతవరకూ పట్టుకోలేదు. వారు ఎక్కడున్నారో కూడా పసికట్టడం లేదు. ప్రభుత్వం భద్రత విషయంలో వైఫల్యం చెందింది. ప్రజలను పక్కదోవ పట్టించే విధంగా బుకాయిస్తోంది. వీటిపై చర్చించేందుకు వెంటనే పార్లమెంట్ సెషన్ ఏర్పాటు కావల్సి ఉంది. దీనిని కాదంటూ ఇప్పుడు ఏకంగా 47 రోజుల ముందే వర్షాకాల సమావేశాల గురించి అధికారికంగా ప్రకటించడం ఎంత వరకూ సబబు అని ప్రశ్నించారు. సాధారణంగా సెషన్‌కు ముందు వారం రోజులు కొంచెం అటూ ఇటు తేదీలు ప్రకటించాల్సి ఉంటుంది.ఈ నిబంధనను పట్టించుకోకుండా



ప్రభుత్వం వ్యవహరించింది. ఇదంతా కూడా కేవలం ప్రతిపక్ష కూటమి ఇండియా డిమాండ్ నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే అని జైరాం రమేష్ విమర్శించారు. పహల్గాం దాడిలో అమాయకుల మరణాలు, తరువాత ఆపరేషన్ సిందూర్‌పై పలు కథనాలు , దేశ భద్రత విషయాలలో జాతికి జవాబుదారీ వాస్తవాలు చెప్పడానికి తక్షణం పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. వీటి గురించి వెంటనే చర్చించకుండా దాటవేయడం ఏం పద్ధతి అని ప్రశ్నించారు. వైఫల్యాల గురించి చెప్పే ధైర్యం లేని ప్రధాని ప్రత్యేక సమావేశాల నుంచి ఇప్పుడు తప్పించుకున్నా, మరో ఆరు వారాల తరువాతి సభలో అయినా నిజాలు చెపుతారా? అని రమేష్ ప్రశ్నించారు.

ఉక్రెయిన్‌కు లక్ష డ్రోన్లు

ముందుకు వచ్చిన బ్రిటన్

ఇంగ్లాండ్ : ఇటీవల రష్యాలోని వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ భారీగా డ్రోన్ దాడులకు పాల్పడడంతో మాస్కో చెందిన 41 యుద్ధ విమానాలు ధ్వంసమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కీవ్‌కు భారీ సంఖ్యలో డ్రోన్‌లను సరఫరా చేయడానికి బ్రిటన్ ముందుకు వచ్చింది. 2026 నాటికి ఉక్రెయిన్‌కు లక్ష డ్రోన్లు అందజేస్తామని హామీ ఇచ్చింది.
ఆ దేశానికి ఇచ్చే 4.5 బిలియన్ పౌండ్ల మిలిటరీ మద్దతులో ఈ 350 మిలియన్ పౌండ్ల డ్రోన్ ప్యాకేజీ ఒక భాగమని పేర్కొంది. స్వతంత్రంగా ఉత్పత్తి చేసిన స్ట్రాటజిక్ డిఫెన్స్ రివ్యూను బ్రిటన్ ప్రభుత్వం ఆమోదించింది. రష్యన్ దురాక్రమణతో సహా ఉద్భవిస్తున్న మరిన్ని ముప్పులను ఎదుర్కోవడానికి కీవ్‌కు మిలిటరీ మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. బ్రస్సెల్స్‌లో నిర్వహించనున్న 50 దేశాల ఉక్రెయిన్ డిఫెన్స్ కాంటాక్ట్ గ్రూప్ సమావేశంలో బ్రిటన్ రక్షణ కార్యదర్శి జాన్‌హోలీ ఈ ప్రకటన చేయనున్నారు. రష్యా వద్ద అపార మైన క్షిపణి సంపద ఉంది. ఆ దేశంతో పోలిస్తే ఉక్రెయిన్ దగ్గర భారీ ఆయుధాలు లేకపోవడంతో కీవ్‌ను ఆయుధాల కొరత వెంటాడుతోంది. ముఖ్యంగా గగనతల రక్షణ వ్యవస్థ లేక పోవడంతో రష్యా చేసే క్షిపణులు,డ్రోన్ల దాడులను తట్టుకోలేక పోతోంది. దీంతో రిమోట్ సాయంతో సుదీర్ఘంగా ప్రయాణించగలిగే డ్రోన్ల వ్యవస్థను అభివృద్ధి చేసుకుంది. వీటితో తాజాగా రష్యాలోని అనేక ప్రాంతాల్లో భారీ దాడులకు పాల్పడింది. గతం లోనూ రష్యా సైనిక స్థావరాలు, చమురు బావులపై దాడులు చేసేందుకు ఉక్రెయిన్ వీటిని ప్రయోగించింది. భవిష్యత్తులో రష్యా ఆక్రమణలను ఎదుర్కోవడానికి మరిన్ని డ్రోన్ల సరఫరా చేయాలని మిత్ర దేశాలను కోరింది. మాస్కో కీవ్‌పై భీకర దాడులకు పాల్పడుతుండడంతో రష్యా దాడుల నుంచి తమ దేశాన్ని రక్షించుకోవడానికి పలు పశ్చిమ దేశాలు, బ్రిటన్, అమెరికా, ఉక్రెయిన్‌కు ఆయుధాలను పంపిణీ చేస్తున్నాయి. ఇటీవల రష్యాపై దీర్ఘ శ్రేణి ఆయుధాలు ప్రయోగించకుండా ఉక్రెయిన్‌పై ఉన్న ఆంక్షలను పశ్చిమదేశాలు తొలగించడంతో కీవ్‌కు దీర్ఘశ్రేణి ఆయుధాలు ప్రయోగించే అవకాశం లభించింది.

కెనరా బ్యాంక్ Canara Bank
ఎఆర్ఎమ్ బ్రాంచ్ (13591)
మొదటి సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, దొండపర్తి,వం. ఫోన్: 8332956773

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:

1. మెస్సర్స్ మౌంట్ టిమన్ ఎడ్యుకేషనల్ సొసైటీ (ఋణగ్రహీత), ప్లాట్ నం.54-15-14, ముత్తంశెట్టి కాంప్లెక్స్, భరతీనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008. 2. శ్రీమతి ముత్తంశెట్టి విజయ సిద్ధార్థ (ప్రొప్రైటర్స్), భర్త: యమ్.కృష్ణారావు, #8-2-293/82/NL, ప్లాట్ నం.238, రోడ్డు నం.10బి, జూబ్లీ హిల్స్ MLA & MP కాలనీ, హైదరాబాద్, తెలంగాణా-500033. 3. శ్రీ కృష్ణారావు ముత్తంశెట్టి (ఆథరైజ్డ్ సెక్రటరీ), #8-2-293/82/NL, ప్లాట్ నం.238, రోడ్డు నం.10బి, జూబ్లీ హిల్స్ MLA & MP కాలనీ, హైదరాబాద్, తెలంగాణా-500033. 4. శ్రీ సుమేధ యాగ్ని ముత్తంశెట్టి (ప్రొప్రైటర్స్), #8-2-293/82/NL, ప్లాట్ నం.238, రోడ్డు నం.10బి, జూబ్లీ హిల్స్ MLA అండ్ MP కాలనీ, హైదరాబాద్, తెలంగాణా-500033. 5. ముత్తంశెట్టి అఖిల (జాయింట్ సెక్రటరీ), #8-2-293/82/NL, ప్లాట్ నం.238, రోడ్డు నం.10బి, జూబ్లీ హిల్స్ MLA & MP కాలనీ, హైదరాబాద్, తెలంగాణా-500033. 6. శ్రీమతి ముత్తంశెట్టి నాగేశ్వరమ్మ (ట్రస్టీ), భర్త: యమ్.వెంకటరామయ్య, #8-2-293/82/F2 A12, ప్లాట్ నం.A12, ఫిలింనగర్, ఫేజ్-2, ఆర్.నం.7, షేక్‌పేట, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణా-500033. 7. మెస్సర్స్ సోవా ఎడ్యుకేషనల్ సొసైటీ (హామీదారు), ప్లాట్ నం.7-1209/1/213, సత్యం థియేటర్ రోడ్డు ప్రక్కన, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణా-500016. 8. మెస్సర్స్ ప్రీమియర్ ఎడ్యుకేషనల్ సొసైటీ (హామీదారు), ప్లాట్ నం.7-1209/1/213, ముత్తంశెట్టి టవర్స్, సత్యం థియేటర్ రోడ్డు ప్రక్కన, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణా-500016. 9. మెస్సర్స్ మౌంట్ టిమన్ ఎడ్యుకేషనల్ సొసైటీ (ఋణగ్రహీత), అదవరం, కాలువగట్టు గుడి ఎదురుగా, పిఠాపురం, విశాఖపట్నం-530028.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు పర్చు తనఖాగాఉంచబోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన నేను దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ మెస్సర్స్ మౌంట్ టిమన్ ఎడ్యుకేషనల్ సొసైటీ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారి లోన్ అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 23,12,48,468.23 (అక్షరాలా ఇరవై మూడు కోట్ల పన్నెండు లక్షల నలభై ఎనిమిది వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయలు మరియు ఇరవై మూడు పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లింపవలసిందిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 18.12.2023 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేదీ. 18-04-2024, 19-04-2024, 20-04-2024న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం సందిగి సెక్షన్ 13(4) క్రింద కాంపిటెంట్ సూపరింటెండెంట్ తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు సాధ్యినత నోటీసును ఈనాడు (తెలుగు) & బిజినెస్ స్టాండర్డ్ (ఆంగ్లం) దిన్నపత్రికలలో తేదీ.23.04.2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా మీరు తేదీ. 03.06.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 27,62,17,088.21/- (అక్షరాలా ఇరవై ఏడు కోట్ల అరవై రెండు లక్షల పదిహేను వేల ఎనభై ఎనిమిది రూపాయలు మరియు ఇరవై ఒక్క పైసా మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకోవలసిందిగా తెలంగాణా రాష్ట్రం అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరవనీయ సైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వడమైనది. ఒకవేళ మీరు చెల్లింపులలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏవిధ విధానాల ద్వారా అయినను తదుపరినోటీసు లేకుండా పత్రికలలో ప్రకటన ప్రచురించుకొనుటకు కూడా కెనరా బ్యాంక్ వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను వేలం వేయుటకు కూడా మీకు ఇది తుది అవకాశం అని తెలియజేయడమైనది.

(ఎ) ప్రజలందరికి బహిరంగ వేలం నోటీసు ద్వారా, (బి) ప్రైవేట్ టెండర్ ద్వారా, (సి) ఇ-వేలం వేదికలో ఆన్‌లైన్ వేలం ద్వారా.

ఒకవేళ మీరు పైన తెలిపిన బకాయిలను చెల్లించడంలో విఫలమైతే, మీ ఆస్తులను వేలం వేయడానికి ముందుగా సర్ఫేసీ చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనట్లో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం సందు / అమలులోనున్న ఎటువంటి ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేదీ: 03.06.2025, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్‌లకు సమన్లు

పాఠశాల భవనాల నిర్మాణంలో అవినీతి కేసు

న్యూఢిల్లీ : ఢిల్లీలోని పాఠశాల భవనాలు, తరగతి గదుల నిర్మాణాల్లో అవినీతికి పాల్పడ్డారంటూ ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు మనీశ్ సిసోడి యా, సత్యేందర్ జైన్‌లపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసులో అవినీతి నిరోధక శాఖ వీరికి సమన్లు జారీ చేసింది. ఈనెల 6న సత్యేందర్, 9న సిసోడియా ఢిల్లీలోని బ్యూరో కా ర్యాలయానికి రావాలని అందులో పేర్కొంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఆప్ ప్రభుత్వహయాంలో సిసోడియా విద్యాశాఖ మంత్రిగా, సత్యేందర్ జైన్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పీడబ్ల్యూడీ) మంత్రిగా ఉన్నారు. వారి నేతృత్వంలో ఢిల్లీలో 12,748 పాఠశాల భవనాలు, తరగతి గ దుల నిర్మాణం తలపెట్టారు. ఈ నిర్మాణంలో రూ. 2 వేల కోట్ల అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. 34 మందికి దీని కాంట్రాక్టులు దక్క గా, వారిలో చాలా మందికి ఆప్‌తో దగ్గర సంబందాలు ఉన్నట్లు తేలింది. నిర్ణీత గడువులోగా నిర్మాణాలు పూర్తి కాకపోగా, భారీగా ఖర్చు చేశారు. తరగతి గదులను 30 సంవత్సరాలు ఉండేలా కడి తే, వాటికి అయిన ఖర్చు మాత్రం చాలా ఎక్కువగా ఉంది. గడువు ప్రక్రియను పాటించకుండా కన్సల్టెంట్లు, ఆర్కిటెక్ట్‌లను నియమించుకోవడంతో వ్యయం దాదా పు ఐదు రెట్లు పెరిగిపోయింది. ఇ టీవల సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) ఇచ్చిన నివేదికలో తరగతి గదుల నిర్మాణ ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని పేర్కొంది. కొత్త టెండర్లు తీసుకోకపోవడంతో ఈ ప్రాజెక్టు వ్యయం రూ. 326 కోట్లు పెరిగిందని రిపోర్టులో తెలిపింది. సిసోడియా, జైన్‌లను విచారించేందుకు మార్చిలో రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఏప్రిల్‌లో వీరిపై కేసు నమోదైంది.

పాకిస్తాన్ ముస్లిం కార్డుకు మలేషియాలో చుక్కెదురు

- భారత బృందం కార్యక్రమాలను రద్దు చేయాలన్న పాక్
- ససేమిరా అన్న మలేషియా

కౌలాలంపూర్ : మీదీ ఇస్లామిక్ దేశమే, మాదీ ఇస్లామిక్ దేశమే అంటూ ముస్లిం కార్డును ప్లే చేసేందుకు పాకిస్తాన్ చేసిన ప్రయత్నాన్ని మలేషియా తిరస్కరించింది. ఆపరేషన్ సిందూర్, టెర్రరిస్ట్ కార్యకలాపాలకు పాక్ మద్దతు ఇస్తున్న విషయాన్ని వివరించేందుకు మలేషియాకు వెళ్లి న సంజయ్ ఝా నేతృత్వంలోని ప్రతినిధి బృం దం కార్యక్రమాలను రద్దు చేయాలని మలేషియాపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నించింది. అం దుకోసం ముస్లిం కార్డును వాడుకునే యత్నం చేసింది. భారతీయ ప్రతినిధి వర్గం చెబుతున్న విషయాలను పట్టించుకోవద్దని మలేషియాకు నచ్చచెప్పే యత్నం చేసింది పాక్. అయితే మలేషియా ప్రభుత్వం భారతప్రతినిధివర్గం చేపట్టిన పది కార్యక్రమాలకూ ఆమోదం తెలిపింది. కశ్మీ ర్ విషయం ఐక్య రాజ్యసమితిలో ఉందని పేర్కొ ంటూ, ఆపరేషన్ సిందూర్‌తో పాటు భారత ప్రతినిధివర్గం చేపట్టే అన్ని కార్యక్రమాలను రద్దు చేయాలని పాకిస్తాన్ చేసిన అభ్యర్థనను మలేషి యా ప్రభుత్వం పట్టించుకోలేదని భారత ప్రభు త్వ వర్గాలు తెలిపాయి. మలేషియాలోని పాక్ రాయబార కార్యాలయం ఇందుకు తీవ్రంగా కృషి చేసింది. సంజయ్ ఝా నేతృత్వంలోని ప్రతినిధివర్గం జపాన్, దక్షిణకొరియా, సింగపూర్, మలేషియాలలో పర్యటన పూర్తి చేసుకుని చివరిగా మలేషియాకు శనివారం నాడు చేరుకుంది. జేడీయూ ఎంపీ సంజయ్ ఝా ఆధ్వర్యంలో మలేషియాకు వెళ్లిన బృందంలో బీజేపీ ఎంపీలు అపరాజిత సారంగి, బ్రిజ్‌లాల్, ప్రధాన్ బారుహ్, హేమాంగ్ జోషి, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అభిషేక్ బెనర్జీ, సీపీఎం ప్రతినిధఇ జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్‌కు చెందిన సల్మాన్ కుర్షీద్, మోహన్ కుమార్, ఫ్రాన్స్ మాజీ రాయబారి ఉన్నారు. మాజీ ప్రధాని మహతీరి మొహమ్మద్ కేబినెట్‌లోని మాజీ మంత్రి వైబి సిమ్ ఖ్జిఖ్జీన్ ఆధ్వర్యంలి మలేషియా బృందాన్ని వారు కలిసి, ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణాలు, టెర్రరిజాన్ని నిర్మూలించేందుకు భారత్ సంకల్పాలను వారికి వివరించారు.

GRIHUM హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(ఇంతకు ముందు పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది).
రిజిస్టర్డ్ కార్యాలయం: 6వ అంతస్తు, ది బ్యాంగ్, గంగాశ్యామరి, లోహ గావ్, పూనే, మహారాష్ట్ర - 411014.
బ్రాంచ్ ఆఫ్ యూనిట్: 1వ అంతస్తు, ఇంటి నెం: 8-100/2, పిఎన్‌బీ కాలని, పాత రెడ్డి 'ఎక్స్' రోడ్, సంగారెడ్డి- 502295. తెలంగాణ.
ఈ-వేలం అమ్మకం ప్రకటన
SARFAESI యాక్ట్ క్రింద సెక్యూర్డ్ ఫైలాస్ అమ్మకము

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 A తో చదవబడుతు స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా GRIHUM హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకు ముందు పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడుతూ, పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరును తేదీ: 17 నవంబర్, 2023 నుండి GRIHUM హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చారు) (పూర్వపు మార్టి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడుతూ ఈ మని హౌసింగ్ ఫైనాన్స్ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ వద్ద ఇ అసెట్‌ను అమ్మడం జరిగింది) (చట్టం ప్రకారం ఇమడించు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా రిఫర్ చేయబడిన) చట్టం ప్రకారం వివరించిన స్థిరాస్తులను చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు ను అనుసరిస్తు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, లోని సదరు రూల్స్ యొక్క రూల్ 8&9తో చదవబడుతు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారులే స్థిరాస్తిని చేసుకోబడుతున్నరని మఖ్యంగా రుణగ్రహీతలకు/ సహరుణగ్రహీతలకు/ తనఖాదారు (లు) / హామీదారు (లకు మరియు సాధారణ ప్రజలకోసరకి తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు ఇ-వేలం ద్వారా తేది 07.07.2025న "ఎక్కడ ఎలాగున్నది ఆధార ఐలాగే", "ఆధార ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును. మేము వెబ్‌సైట్ https://www.bankeauctions.com లో ఏర్పాటు చేసిన ఇ-వేలం పోర్టల్ ద్వారానూ బహిరంగ వేలం అమ్మకం సర్వసాధారణమైన సాధారణ ప్రజలకోసరకి తెలియజేయడమైనది. అమ్మకంయొక్క T & C ల వివరమైన నియమ నిబంధనలను GHFL'ల సెక్యూర్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా www.grihumhousing.com లో ఏర్పాటు చేసిన లింకును చిరస్ మరియు చిరస్ మరియు

క్ర. సం.	ప్రతిపాదన సం. ఖాతాదారు పేరు (ఎ)	డిమాండ్ నోటీసు తేది మరియు రాబడిన బకాయి మొత్తం (బి)	స్వాధీనత స్వభావం (సి)	ఆస్తి వివరణ (డి)	రిజర్వు ధర (ఇ)	బయానా (ఆదిన లో 10%) (ఎఫ్)	బయానా డ్రాఫ్టు తేది (జి)	బిడ్ పెంపుదల (హెచ్)	ఆస్తి తనిఖీ తేది & సమయం (ఐ)	వేలం తేది మరియు సమయం (జె)	ఏదు ఐదిన కాకుండు ఇ ఖాతా ల / కొత్తకేసులు ఉంటే)
1	ఖాతా సంఖ్య HL00566200000005049930 & LAP00566200000005053504 శ్రీ మంగలి శేఖర్, (ఋణగ్రహీత) శ్రీ మంగలి పూజ (సహ-ఋణగ్రహీత)	నోటీసు తేదీ: 10/03/2025 10.03.2025 నాటికి చెల్లించాల్సిన బకాయి రూ.7,31,030/- (రూపాయలు ఏడు లక్షల ముప్పై ఒక్క వేల ముప్పై మాత్రమే) + వడ్డీపై తేదీ వరకు పైసలకు 14.35% రేటుపై వడ్డీతో పాటు . నోటీసు తేదీ: 10/03/2025 నాటికి చెల్లించాల్సిన బకాయి రూ.9,53,602/- (రూపాయలు తొమ్మిది లక్షల యాభై మూడు వేల ఎనిమిది వందల రెండు మాత్రమే) + వడ్డీపై తేదీ వరకు పైసలకు 15.85% రేటుపై వడ్డీతో పాటు	ఫొతకమగా	సంగారెడ్డి జిల్లా, సదాశివపేట్ టౌన్, మున్సిపాలిటీ, రాఘవేంద్రనగర్ కాలనీ, బ్లాక్ నం. 3, వార్డు నం. 6 వద్ద, హైదరాబాద్ వెంచర్‌లోగల 75 చ.గ.ల కాని 62.70 చ.మీ.ల విస్తీర్ణం